


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం 27, సెప్టెంబర్ 2024 పేజీలు : 4

# పర్యాటక గుమ్మంగా ఖమ్మం ఖిల్లా..

- ఖిల్లా పై శరవేగంగా రోప్‌వే నిర్మాణం పనులు
- పాలేరు, వైరా రిజర్వాయర్లలో ు బోటింగ్ రిక్రియేషన్
- దక్షణా అయోధ్య భద్రాద్రికి ఆధ్యాత్మిక శోభ
- పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల



2లో..

ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక గుమ్మంగా తీర్చిదిద్దుతామని, ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కిల్లా అభివృద్ధి చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం సెక్రటేరియట్ లో పర్యాటక అభివృద్ధిపై, ఖమ్మం జిల్లాలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనులపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై రోప్ వే నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టాలన్నారు. రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ దగ్గర పార్కింగ్ కోసం, యంత్రాల తరలింపు కోసం స్థలం విశాలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోయర్ పాయింట్ నిర్మాణానికి లకారం చెరువు పరిసర ప్రాంతం అనువుగా ఉంటుందని , ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చాలన్నారు. నిధులను సమకూర్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. రోప్ వే తో పాటు అమ్యుస్ మెంట్ పార్కులు, హెూటళ్ల నిర్మాణాలు, వాటర్ ఫాల్స్, హోళ్ళ నిర్మాణం రెండో దశలో చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ,ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దక్షిణ అయోధ్య భద్రాద్రి లో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

- ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్)



## బయో మైనింగ్ ద్వారా చెత్త నియంత్రణ

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డ్ లు ప్రక్షాళన కోసం బయో మైనింగ్ విధానం పై ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లోని డంపింగ్ యార్డులో బయో మైనింగ్ విధానంలో చెత్త ను శుద్ధి చేసేందుకు వీలుగా అన్ని పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బయో మైనింగ్ విధానం ద్వారా డంపింగ్ యార్డ్ లో భారీగా పేరుకుపోయిన చెత్తను మిషన్ల ద్వారా శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పరిమాణంలో ఉన్న వ్యర్థాలు అంటే ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బోండాలు, రాళ్లు, బట్టలు వంటివి, మిగతా2 లో..

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు..
- పాలేరు ఎడమ కాల్వ కట్టను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం..
- శాశ్వత పరిష్కారం కోసం కట్టను 10 అడుగులు వెడల్పు పెంచుతాం..
- పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** పాలేరు ఎడమ కాల్వ ఆయకట్టుకు సంబంధించి జిల్లాలో చివరి భూముల వరకు సాగునీరు అందిస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కూసుమంచి మండలం హట్యాతండా లోని పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ కట్ట వైపు ఊట నీటిని 100 హెచ్.పీ. సామర్థ్యం గల 11 మోటార్ల ద్వారా సుమారు 200 క్యూసెక్కుల నీటిని కాలువలోకి ఎత్తి పోసే ప్రక్రియను, అసిస్టెంట్ ఇంజనీరింగ్ విద్యుత్ ఆపరేషన్ మిగతా2 లో..



## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్త గూడెం/ అక్షరం న్యూస్: జిల్లా ఎస్పీ కార్యాల యంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ గారి 129వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారితో పాటు పోలీస్ అధికారులు మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిగతా2 లో..



### సజావుగా ఓపెన్ పరీక్షల నిర్వహణకు

## ఏర్పాట్లు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణ
- తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్, జిల్లాలో పరీక్ష రాస్తున్న విద్యార్థుల సంఖ్య, పరీక్ష నిర్వాహణకు చేస్తున్న ఏర్పాట్లు మిగతా 4లో..

## నేడు సాయంత్రం లకారం టాంక్ బండ్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ

**- జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్):** సెప్టెంబర్ 27న శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని లకారం టాంక్ బండ్ వద్ద సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు వివిధ రకాల కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవంను పురష్కరించుకొని ప్రపంచ పర్యాటక సంస్థ ఈ సంవత్సరం “పర్యాటకం, శాంతి” అనే అంశంతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా యోచిస్తుందనీ, అందులో భాగంగా జిల్లా పర్యాటక శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో నేడు లకారం టాంక్ బండ్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పర్యాటక ప్రదేశ ప్రచార నిమిత్తం పులిగుండాల గుట్టలకు (కనకగిరి గుట్టలకు) పాఠశాల విద్యార్థినులకు సెప్టెంబర్ 28 శనివారం నాడు ఒక టూర్ ఏర్పాటు చేయటం జరిగిందని పర్యాటక అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రేనోవేషన్ పనులును పర్యవేక్షించిన ఐఎన్టియుసి బృందం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 26 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** రామవరం కమ్యూనిటీ హాల్ లో జరుగుతున్న ఆధునికరణ పనులను పర్యవేక్షించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మరియు ఐఎన్టియుసి నాయకులు పాల్గొని, ఏదైతే కమ్యూనిటీ హాల్ నందు ఆధునీకరణ పనులను శుభకార్యాలకు అవసరాల నిమిత్తం నిర్మాణం శర వేగంగా జరుగుతున్నాయి, కానీ ఇంకా కొన్ని పనుల ను నిర్మించాల్సిన అవసరం ఉన్నవి, దీని గురించి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజు గారి దృష్టికి తీసుకెళ్లామని ముఖ్యంగా బౌండరీ చుట్టూ వాల్ పై మేష్ ఏర్పాటు చేయాలి, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, కోతులు రావడానికి అవకాశం ఉంది, అలాగే దొంగలు వాటర్ ట్యాపులు ఎత్తుకుపోయే అవకాశం ఉంది, ఎంట్రన్స్ నందు రెండవ గేట్ ఏర్పాటు చేయాలి, ఆవులు జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలి, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలి, డైనింగ్ మరియు కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలి, ఓపెన్ స్టేజి నందు ఓపెన్ షెడ్ వేయించాలి, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు చేయాలి, స్టేజ్ ముందున్న ఓపెన్ ప్లేస్ లో లెవెలింగ్ చేయించి మొత్తం ఫ్లోరింగ్ చేయించాలి, అలాగే కమ్యూనిటీ హాల్ నందు ఏ/సీలు ఏర్పాటు చేయాలని, త్వరగా కమ్యూనిటీ హాల్ కార్మిక కుటుంబాలకు అందుబాటులో తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు బూటిక రాజేశ్వరరావు,ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, ఏం అశోక్, సిహెచ్ కుమార్, ఎం కొమురయ్య, తిరుపతి, రహీం, బింగి గోపాల్, పూర్ణ, భాను కమల్, జానీ పాషా, ప్రసాద్, మహమ్మద్ జానీ, రాజేందర్, కొండలు, రాంధాని, శ్రీకాంత్ శర్మ, నరేష్, జోగేశ్వరరావు, శేఖర్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలకోసం తగిన ఏర్పాట్లు చేయాలి





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 26/అక్షరంన్యూస్:** రానున్న బతుకమ్మ పండుగ దృశ్య ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందు లుకలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని మునిసిపల్ కమిషనర్ శ్రీహరిరాజుకు గురు వారం గండిమాసానిపేట గ్రామానికి చెందిన యువకులువినతిపత్రాన్ని అందించారు ఎ ల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 5వవార్డు గం డి మాసానిపేట్ లో రానున్నబతుకమ్మ పం డుగ దృశ్య ఆడపడుచులు బతుకమ్మలను నిమజ్జనానికి చెరువు దగ్గరకు తీసుకువెళ్లే దారి పూర్తిగాబురదమయంగా మారి నీటి గుంతలుఏర్పడడంతో ఆడపడుచుల కు ఇ బ్బందులు కలగకుండా గుంతలు ఉన్న ప్రదే శాల్లో మట్టితో గుంతలను పూడ్చిచదునుచే యాలని అలాగే పోచారం ప్రధాన కాలువ మెట్లు పూర్తిగా గడ్డి పిచ్చిమొక్కలతో పేరు కుపోయిందని వాటిని తొలగించాలని కోరా రు బతుకమ్మలనునిమజ్జనానికి తీసుకొని వెళ్లే దారితో పాటుచెరువు వద్ద లైటింగ్ సౌ కర్యం ఏర్పాటుచేయాలని కోరారుఅందుకు మునిసిపల్ కమిషనర్ శ్రీహరిరాజు సాను కూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో అట్కరి బబ్లు కుచలకంటి శంకర్ వున్నారు.

# సిసి కెమెరాల వల్లనే ఆలయాలు సురక్షితం





**సిఐ సుబ్బారెడ్డి**

ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయంలో సీసీ కెమెరాల సేవలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి కి అదేవిధంగా స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డి కి ముదిరాజ్ సంఘ సభ్యులు శాలువులతో సన్మానించారు ఈ సందర్భంగా ఆలయంలో పెట్టిన సీసీ కెమెరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు ముదిరాజ్ సంఘం ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి దర్శనం చేసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆలయాల పరిరక్షణ కోసం సీసీ కెమెరాలు ఎంతో దోహద పడతాయని అన్నారు అదేవిధంగా ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని మంచి ఆలోచనతో సంఘ సభ్యులు ఆలయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా సుదినమని అన్నారు సీసీ కెమెరాల వల్ల గణనీయమైన ప్రయోజనాలు ఉన్నాయని ఏదైనా ఆస్తి విధ్వంసం మరియు ఆస్తి నష్టం చర్యలు నిర్వహించడానికి దోహదం చేస్తాయని తమ చర్యలు రికార్డు అవుతాయని తెలిసి విధ్వంసం కార్లు ప్రభుత్వం లేదా ప్రైవేట్ ఆసులను పాడు చేసే అవకాశం తక్కువ ఉందని. అన్నారు అదేవిధంగా ఆలయం ఆవరణంలోనే కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడం చాలా మంచి ఆలోచనని విశాలమైన ప్రాంతంలో అన్ని అంగులతో సకల సౌకర్యాలతో పెద్దమ్మతల్లి దేవాలయాన్ని నిర్మించుకోవడం గొప్ప విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పరిశ్రమిక సంఘం డైరెక్టర్లు చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాయిళ్ల రాజేశం ముదిరాజ్. పిట్టల సదయ్య ముదిరాజ్ బండి కుమార్ ముదిరాజ్ పిట్టల కొమురయ్య జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి కిష్టయ్య పెండం ఏకూలు ముదిరాజ్ దాసరి ఓదెలు ముదిరాజ్ .నేదులు సమ్మయ్య ముదిరాజ్ రాయిల్ల ఓదెలు ముదిరాజ్ అదేవిధంగా పిట్టల రామయ్య ముదిరాజ్ పెండెం లింగయ్య ముదిరాజ్ రాయి ళ్ల రమేష్ ముదిరాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు బుర్ర రాజు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తూడి లచ్చన్న

**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్ ):**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ లోని నివాసముంటున్న బుర్ర రాజు వయసు 35 సంవత్సరాలు. గత నెల రోజుల క్రితం రాజు ఆకస్మితంగా మరణించాడు. రాజుకు ఇద్దరు కూతుర్లు,ఒక కుమారుడు కలరు. రాజు ఆకస్మితంగా మరణించడంతో వారి కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడినందున గంగాధర మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన సామాజికవేత్త తూడి లచ్చన్న స్పందించి ఆ నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం చేసినాడు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించిన లచ్చన్న ను చుట్టుపక్కల ప్రజలందరూ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసినందుకు లచ్చన్నకు అభినందనలు తెలిపినారు. ఆయన వెంట బైరి శ్రీధర్,బత్తుల లక్ష్మీనారాయణ,మనోహర్ ,రాజశేఖర్, పెద్ది మహేష్, బొంగోని రాజు, కర్ర కాంతం,సంపత్, తిరుపతి, చారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ దసరా నుండి రైతు భరోసా

**- ఆగిపోయిన నూతన బస్ స్టాండ్ పనులు త్వరలోనే పూర్తి**

**- 88 మందిలబ్ధిదారులకు కళ్యాణలక్ష్మిషాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు**



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 26/అక్షరంన్యూస్:** అర్హులైన రైతులందరికీ దస రానుండి రైతుభరోసాఇవ్వనున్నట్లు ఎల్లా రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహా న్ రావుఅన్నారుగురువారంఎల్లారెడ్డి ఎమ్మె ల్యే క్యాంపుకార్యాలయంలోని యోజక వ ర్గంలోని మూడు మండలాలకు చెందిన 88 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారుఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్ర భుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు ఆరుగ్యా రెంటీ పథకాలను అందిస్తుందని అన్నారు రైతు రుణమాఫీతో రాష్ట్రంలోని రైతులకు ఎంతో మేలుకలిగిందని సాంకేతిక కారణా లతో కొందరు రైతులకు రుణమాఫీ కాలేద ని రుణమాఫీ కానీ రైతులు ఎవరు ఆందోళ న చెందవద్దని వారికి కూడా త్వరలోనే రు ణమాఫీ జరిగితీరుతుందని అన్నారు.దస రా నుండి అర్హులైన ప్రతి రైతుకు రైతు భరో సా ఇచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చే స్తున్నారని అన్నారు ఎల్లారెడ్డిపట్టణ కేంద్రం లో నూతన బస్టాండ్ పనులు నిధులు లేక ఆగిపోయాయని2.5 కోట్ల నిధులను మం జూరు చేసి పనులను త్వరలోనే ప్రారంభి స్తామని తెలిపారు డబుల్ బెడ్ రూమ్ ఇం డ్ల నిర్మాణ పనులను కూడా త్వరలోనే పూ ర్తి చేసి అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు దసరా పండగకు కానుకగా ఇండ్లను పంపి ణీ చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిఆర్డీఓ మన్నె ప్రభాకర్ తాసిల్దార్ మహేందర్ కుమార్ ఎల్లారెడ్డి కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు కురుమ సాయిబాబా సొసై టీ వైస్ చైర్మన్ మత్తమాలప్రశాంత్ గౌడ్ మా జీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ ఎ ల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డిమాజీ జెడ్పీటీసీలు సామేల్ గయజోద్దీన్ ఉషా గౌడ్ సొసైటీ డై రెక్టర్ నాగంగోపికృష్ణ మాజీ సొసైటీ చైర్మన్ సాయిలు ఎన్ఎస్ యు ఐ యువజన నా యకుడు నాగం శ్రీనివాస్ వివిధ గ్రామాలకు చెందిన మాజీసర్పంచులు ఎంపీటీసీలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ఓపెన్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు జిల్లా నుంచి 340 మంది టెన్త్ అభ్యర్థులు, 373 మంది ఇంటర్ అభ్యర్థులు హాజరు కానున్నారని, ఈ పరీక్షలను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఓపెన్ 10వ తరగతి పరీక్షలు, రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఇంటర్ పరీక్షల నిర్వహణకు పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేశామని, ఈ పరీక్షా కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఓపెన్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక సిట్టింగ్




స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ షాప్ లను మూసి వేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రం వద్ద అవసరమైన భద్రత కల్పించాలని, ప్రశ్న పత్రాల తరలింపుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎంతో ఓఆర్ఎస్, ఇతర మందులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. పరీక్ష కేంద్రాల రూట్ లలో అవసరమైన మేర ఆర్టీసీ బస్సులను నడపాలని అన్నారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతి రోజు పరీక్షా సామాగ్రిని తరలింపు చేయాలని అదనపు కలెక్టర్ పోస్టల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందజేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన త్రాగునీరు, పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె. రవిబాబు, ఉప జిల్లా వైద్యాధికారి డా. బి. సైదులు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ ఏ. సంపత్ కుమార్, పోలీస్ ఇన్స్పెక్టర్ కె. సతీశ్, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఏ.సి.జి. ఈ.కె. ధన, జిల్లా కో ఆర్డినేటర్ టాస్ ఎం. పాపరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాలతో "హై డ్రా"మాలు వద్దు

**- మాజీ ఎంపీ మీడియం బాబురావు**
**- ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలి.**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**
**- అట్టహాసంగా సిపిఐఎం సుందరయ్య నగర్ శాఖ మహాసభ**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్ :** హైడ్రా పేరుతో భయ ఆందోళనకు గురి చేస్తూ పేదల జీవితాలతో తలగాటలు ఆడితే సిపిఐఎం చూస్తూ ఊరుకోదని పట్టణంలో చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు మరోసారి పునరాలోచించుకోవాలి అని మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు అన్నారు. గురువారం సుందరయ్య నగర్ శాఖ మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన పథకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాబురావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రోడ్డు పక్కనే జీవిస్తున్న పేదలను ఆక్రమ పేరుతో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా బుల్డోజర్లతో కూల్చేసే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పేదలకు చిరు వ్యాపారస్తులకు ప్రత్యాన్యాయం చూపించి అప్పుడు ఖాళీ చేపించాలని హైడ్రా తరహా పాలన భద్రాచలం మంచిది కాదని బాబురావు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వెంటనే ప్రారంభించాలి మచ్చ వెంకటేశ్వర్లు పార్లమెంటే ఎన్నికల ముందు హడావుడిగా భద్రాచలంలో ప్రారంభించిన ఇందిరమ్మ పథకం నేటి వరకు అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని వెంటనే ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించి అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సుందరయ్య నగర్ శాఖా మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదవాళ్లకు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం పేదవాడికి సొంత ఇల్లు లేకుండా చేసిన ఫలితంగానే ఎన్నికల్లో ఘోర ఓటమి పాలైన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకోవాలని మచ్చ సూచించారు. పేదవాళ్ల జోలికి వచ్చిన ఏ ప్రభుత్వం నిలబడలేదన్న విషయాన్ని పాలకులు మర్చిపోకూడదని మచ్చ హితువు పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కమిటీ సభ్యులు జి లక్ష్మీకాంత్ ఎస్ డి ఫిరోజ్ స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్)** చిట్యాల ఐలమ్మ సెప్టెంబర్ 26 . 18 95 సెప్టెంబర్ నుండి 10.1985 లో చాకలి ఐలమ్మ గా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారుని వీర వనిత తొలి పోరాటాన్ని నాంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ129వ జయంతి వేడుకలు ఓదెల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తితో ప్రపంచానికి చాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ ఆనాడు కమ్యూనిస్టు పార్టీలో చేరి దొరల ను గడగడ లాడించి పేద ప్రజలకు భూములు పంచిన వీరవనిత చాకలి ఐలమ్మ ఆమె పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల



మహేందర్ సంఘం అధ్యక్షులు మేడిచెల్మల చంద్రయ్య, సంఘం నాయకులు రామడుగు వెంకటేష్, ఎస్సీ కుల సంఘ%శీ% అధ్యక్షులు కొండ్ర లక్ష్మణ్ మాజీ ఉపసర్పంచ్ రాచర్ల రాజేశం , రజక సంఘం నాయకులు శాతల్ల కుమార్, మచ్చర్ల కిరణ్ పైడిపల్లి రమేష్ రామడుగు బుచ్చయ్య మడికొండ మహేష్ రామడుగు శ్రావణ్ శ్రీనివాస్ శాతల్ల రాజశేఖర్ ఎలాబోతార%శీ% శ్రవణ్ రామడుగు శ్రీనివాస్ శాతల్ల సురేష్ ఇతర సంఘాల నాయకులు రామినేని రాజేంద్రప్రసాద్ రాచర్ల రమేష్ రాచర్ల ఓదెలు రాచర్ల సారయ్య పసెట్ల సతీష్ ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## యువత సన్మార్గంలో నడవాలి

**- ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్ :** యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవడం ద్వారా భవిష్యత్తు బంగారు మయంగా మారుతుందని ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ అన్నారు . గురువారం అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలన మరియు ట్రాఫిక్ రూల్స్ పై సెమినార్ నిర్వహించారు ఈ సెమినార్కు భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ వాడకూడదని అదేవిధంగా డ్రగ్స్ సప్లై చేయకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన శిక్షలు పడతాయని, చదువుకునే జీవితాలు నాశనమైపోతాయని, సమాజానికి తల్లిదండ్రులకు దూరమై జైల్లోనే గడపాల్సి ఉంటుంది అన్నారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి ఒక మంచి ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు యువత ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ఎన్నో మేలులు జరుగుతాయని, హెల్మెట్ ధరించాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ ఉండాలని వీటి వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల తమ యొక్క ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు వారి యొక్క కాలనీలలో గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఏఎస్ఎఫ్ భద్రాచలం పట్టణ మహాసభ జరిగింది ఈ మహాసభకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు విద్యారంగ సమస్యలపై పోరాడాలని ఏఐఎస్ఎఫ్ స్కాలర్షిప్ల మీద విద్యారంగ సమస్యల మీద దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలను చేస్తుందన్నారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది గాని ఇంతవరకు యువతకు డిగ్రీలు పీజీలు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయింది అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు సాధన పల్లి సతీష్ మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్ కుమార్ కంభం మెట్టు శ్రీనివాస్ కవితకు మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులుగా ఎస్కే నయంపాసా ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు జీవన్, ఉపాధ్యక్షులుగా జీవన్ చందు, జగదీష్ రాజేష్ నితిన్, నందు, శ్యామ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమన్నారాయణపురంలో చాకలి ఐలమ్మకు జయంతి వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 26:** రఘునాథపల్లి మండలంలో ని శ్రీమన్నారాయణపురం గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామంలో ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రజక సంఘం, గ్రామ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె పోరాట స్ఫూర్తిని కొనియాడారు. పేద కుటుంబంలో జన్మించి సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు తమ హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకొని సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని కోరారు. ఈకార్యక్రమంలో భూశెట్టి శ్రీనివాస్, అంజయ్య, సోమనర్సయ్య, సత్తయ్య, వినయ్, పొదల లక్ష్మయ్య, ఓరుగంటి'నర్సయ్య, యువత, మహిళలు పాల్గొన్నారు.